మూన్‌షైన్ పబ్ వ్యవహారంపై పోలీసుల సీరియస్

యాజమాన్యం సహా బౌన్సర్లపై రెండు కేసులు నమోదు

బంజారాహిల్స్, ఏప్రిల్ 29: ఫిలింనగర్‌లోని మూన్‌షైన్ పబ్‌లో మద్యం సేవించిన ఇద్దరు యువకులు న్యూసెన్స్‌కు పాల్పడటంతో పాటు రోడ్డుపై వెళ్తున్న వ్యక్తిపై దాడికి పాల్పడిన ఘటనలో పోలీసులు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో బాధ్యులైన యువకులతో పాటు వారిని రోడ్డుపై వదిలిపెట్టిన బౌన్సర్లు, పబ్ యాజమాన్యంపై వేర్వేరుగా కేసులు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న మూన్‌షైన్ పబ్‌లో రాకేశ్, సంతోశ్ కలిసి శనివారం అర్ధరాత్రి వరకు మద్యం సేవించడంతో పాటు గొడవకు దిగారు. దీంతో పబ్ బౌన్సర్లు రాజు, ఉస్మాన్, అలీ తదితరులు వారిని బయటకు పంపించారు. దీంతో వారిద్దరూ రోడ్డుపైనే నిలబడి తీవ్రస్థాయిలో వాగ్వాదానికి దిగారు. అరుపులు, కేకలతో పబ్ బయట రోడ్డుపై న్యూసెన్స్ చేసి, భయానక వాతావరణాన్ని సృష్టించారు. అంతటితో ఆగకుండా.. రోడ్డుపై వెళ్తున్న జుమోటో డెలివరీ భాయ్‌పై రాకేశ్, సంతోశ్ దాడి చేశారు. పబ్ బౌన్సర్ల వైఖరి వల్లే సమస్య తీవ్రమయ్యిందని, గొడవను అదుపు చేయకపోగా.. కనీసం పోలీసులకు కూడా సమాచారం ఇవ్వని పబ్ యాజమాన్యాన్ని బాధ్యులు చేయాల్సిందేనని పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు న్యూసెన్స్ కేసుతో పాటు ఐపీసీ 290, 336 సెక్షన్ల కింద ఫిలింనగర్ పోలీసులు వేర్వేరుగా కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT : MALKAJGIRI
E.P.No. 1 of 2024
(Old E.P.Nos. 644 of 2022 & 1132 of 2020)
IN
OS.No. 111 of 2016
Between:
Solleti Pratap Reddy
... Decree Holder/Plaintiff
AND
Kuthadi Srinivas
... Judgment Debtor/Defendant
To,
Sri Kuthadi Srinivas S/o. Late K. Narsaiah, Aged about 52 years, Occ: Business, R/o. H.No.1 1-74/2, Balaji Nagar, Jawharnagar Gram Panchayat, Shameerpet Mandal, Medchal-Malkajgiri District.
Take notice that the above EP is posted for your appearance on 18.06.2024 at 10.30 A.M., before the Hon'ble Principal District Judge, Medchal-Malkajgiri District, at Malkajgiri. If you fail to appear, the matter will be heard and appropriate orders will be passed by the Hon'ble Court.
// By the order of the Hon'ble Principal District Judge, Medchal-Malkajgiri District, at Malkajgiri //
Sd/- **B. Rajeshwar Reddy,**
A. Yagna Prabhakara Rao
Advocates, **Lex Veritas**
H.No.8-8-407/1/FF, Fourth Floor, Vishal Super Market Building, Green Park Colony, Kharmanghat, Main Road, Hyderabad-500079.
Mobile: 9848043262.

రోడ్డు ప్రమాదంలో..

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29: కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారిపై సోమవారం తెల్లవారు జామున ద్విచక్ర వాహనం ఢీకొని ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. గచ్చిబౌలి పోలీసుల కథనం ప్రకారం.. సోమవారం తెల్లవారు జామున ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా.. ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడు మరణించాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ప్రమాద స్థలానికి వెళ్లి, మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలియరాలేదని, ఎవరికైనా వివరాలు తెలిస్తే గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ భానుప్రసాద్ సూచించారు.

ఫోర్జరీ పత్రాలతో మోసగించిన ముగ్గురు అరెస్టు

సిటీబ్యూరో, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): వ్యవసాయ భూమిని రెసిడెన్షియల్ ప్లాట్లుగా అభివృద్ధి చేయడంతో పాటు వాటికి ఎన్‌ఓసీలను కూడా తీయిస్తామని నమ్మబలికి, రూ.3.13కోట్లు తీసుకుని మోసగించిన దంపతులు సహ మరో వ్యక్తిని సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గండిపేట, నార్సింగి ప్రాంతానికి చెందిన పట్టి శ్రీకాంత రావు(54), ప్రేమ లత(38) దంపతులు. అదే ప్రాంతానికి చెందిన దర్శనం శివరాజ్(45)తో కలిసి వారి బంధువైన సీహెచ్. శ్రీనివాసరావుకు సంబంధించిన వ్యవసాయ భూమిని రెసిడెన్షియల్ ప్లాట్లుగా అభివృద్ధి చేయడంతో పాటు వాటికి సంబంధించిన ఎన్‌ఓసీలను కూడా తీయించి, ఇస్తామని నమ్మబలికి.. అతడి వద్ద నుంచి రూ.3.13 కోట్లు వసూలు చేశారు. కాని, ఒప్పందం ప్రకారం చేయాల్సిన అభివృద్ధిని చేయకపోవడంతో శ్రీనివాసరావు పలుమార్లు నిందితుల ప్రశ్నించినా ఫలితం లేకపోవడంతో తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని నిలదీశాడు. దీంతో, నిందితులు రెండు చెక్కులను ఇవ్వగా.. అవి బౌన్స్ అయ్యాయి. అంతేకాకుండా.. ఫోర్జరీ సంతకాలతో నకిలీ పత్రాలు సృష్టించి, డీఏజీపీఏ చేయించుకోవాలని బాధితుడికి అందజేశారు. తీరా వాటిని తీసుకుని రంగారెడ్డి జిల్లా రిజిస్టర్ ఆఫీస్‌కు వెళ్లగా.. అవి నకిలీ పత్రాలని అధికారులు చెప్పడంతో బాధితుడు నార్సింగి పోలీసులను ఆశ్రయించాడు. అయితే, ఇది ఆర్థిక నేరాలతో ముడిపడి ఉండటంతో స్థానిక పోలీసులు ఈ కేసును సైబరాబాద్‌లోని ఆర్థిక నేరాల విభాగానికి బదిలీ చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన ఈఓడబ్ల్యూ పోలీసులు సోమవారం పట్టి శ్రీకాంత రావు(54), ప్రేమ లత(38) దంపతులతో పాటు దర్శనం శివరాజ్(45)ను అరెస్టు చేశారు. ఈఓడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ బి.నరహరి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

సెల్‌ఫోన్ మాట్లాడుతూ.. భవనం పైనుంచి పడి బాలుడి మృతి

మల్కాజిగిరి, ఏప్రిల్ 29: సెల్‌ఫోన్ మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు భవనం పైనుంచి పడి ఓ బాలుడు మృతి చెందాడు. ఈ ప్రమాదం అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సురేశ్ కథనం ప్రకారం.. హస్మత్‌పేటకు చెందిన మ్యాథ్యూ కుమారుడు రవీంద్ర(16) భవనం పైకి ఎక్కి స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్న తన తల్లితో సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. స్థానికులు గమనించి వెంటనే ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్ఐని దోచుకున్న కేసులో.. నిందితుల కోసం గాలిస్తున్న రైల్వే పోలీసులు

కాచిగూడ, ఏప్రిల్ 29 : ఎంఎంటీఎస్ రైల్లో ప్రయాణిస్తున్న ఎస్సైని ఈ నెల 26వ తేదీ అర్ధరాత్రి చాకుతో బెదిరించిన కేసులో నిందితులను పట్టుకునేందుకు రెండు ప్రత్యేక రైల్వే పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మైలార్‌దేవ్‌పల్లికి ప్రాంతానికి చెందిన డి.ప్రసాద్ వెస్ట్‌బెంగాల్ డార్జిలింగ్‌లోని సీఆర్‌పీఎఫ్‌లో ఎస్సైగా పనిచేస్తున్నాడు. విధులు ముగించుకుని ఇంటికి వెళ్లడానికి సికింద్రాబాద్- ఫలక్‌నామ ఎంఎంటీఎస్ రైల్లో వెళ్తుండగా.. యాకుత్‌పుర రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని 4 దుండగులు రైల్లోకి ప్రవేశించి, ఎస్సైను చాకుతో బెదిరించారు. అతడి వద్దనున్న 2.5 తులాల బంగారు గొలుసు, రూ.700 నగదు, 2 సెల్‌ఫోన్లను లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు వెంటనే దర్యాప్తు చేపట్టిన రైల్వే పోలీసులు.. ఘటన జరిగిన ప్రదేశంలోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించారు. సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా పోలీసులు.. నేరం జరిగిన సమయంలో వెళ్తున్న నలుగుర్ని గుర్తించారు.

వారిని పట్టుకునేందుకు రెండు ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. అయితే, నిందితుల ముఖాలు సీసీ ఫుటేజీల్లో స్పష్టంగా కనిపించకపోవడంతో కొంత ఇబ్బందిగా మారినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. దుండగులకు సంబంధించిన సమాచారం ఉంటే 87126 58584, 8712658620 నంబర్లకు ఫోన్ చేసి ఇవ్వాలని కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మహిళ

కారు పక్కకు తీస్తానంటూ.. ఉడాయింపు

బంజారాహిల్స్, ఏప్రిల్ 29: డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మహిళను తప్పించేందుకు.. వాహనాన్ని ముందుకు తీసుకువెళ్తూ ఇతర వాహనాలను ఢీకొట్టి పారిపోయిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు ఆదివారం అర్ధరాత్రి బంజారాహిల్స్ రోడ్ నం. 14లోని స్టడీ సర్కిల్ సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. అదే సమయంలో అక్కడకు వచ్చిన మహేంద్ర థార్‌ను ఆపారు. కారు నడిపిస్తున్న మహిళకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు చేయగా.. మోతాదుకు మించి మద్యం సేవించినట్లు తేలింది. దీంతో కారును పక్కకు పార్క్ చేయాల్సిందిగా.. ట్రాఫిక్ పోలీసులు ఆమెకు సూచించారు. కాగా, పక్కసీటులో కూర్చున్న వ్యక్తి.. తాను కారును పక్కకు తీస్తానంటూ డ్రైవింగ్ సీట్లోకి వచ్చాడు. కారును వేగంగా వెనక్కి తీస్తూ బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో ట్రాఫిక్ పోలీసులు అడ్డుకునేందుకు యత్నించగా.. వేగంగా ముందుకు దూసుకెళ్లి బారికేడ్లను ఢీకొట్టడంతో పాటు అడ్డుగా వచ్చిన ట్రాఫిక్ హోంగార్డు దుర్గారావును ఢీకొట్టి.. అక్కడి నుంచి కారుతో సహ పారిపోయాడు. హోంగార్డు దుర్గారావు ఇచ్చిన ఫిర్యాదుతో కారు నడిపిన వ్యక్తిపై ఐపీసీ 332, 353, 279 రెడ్‌విత్ 34తో పాటు 184 ఎంవీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా.. కారు బందుగల శివాలీరెడ్డి పేరుతో రిజిస్టర్ అయినట్లు పోలీసులు గుర్తించారు.

టప్పాచబుత్రాలో నిర్వహించిన వాహన తనిఖీల్లో పట్టుబడిన నగదును పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్ రాములు

టప్పాచబుత్రాలో 9.50 లక్షలు పట్టివేత

కార్వాన్, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు అడుగడుగునా వాహన తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్ ఏ.రాములు అధ్వర్యంలో ఎస్ఐలు ఆథిల్, అంజాద్ షరీఫ్ తమ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో గుడిమల్కాపూర్ రోడ్డులో ఓ కారును తనిఖీ చేసి, యశ్వంత్ సాయి అనే యువకుడి నుంచి రూ. 2 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా.. భోజగుట్టకు చెందిన సురేశ్ వద్ద నుంచి రూ.7.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. అమ్మాపూర్ లోధ్ క్షత్రియ నగర్‌కు చెందిన అర్చన అనే మహిళ నిర్వహిస్తున్న బెల్టు షాపు నుంచి మద్యం బాటిళ్లు కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న నగదు పట్టివేత

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదును తరలిస్తుండగా ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఏటీఎంలలో నగదు లోడ్ చేసే వాహనాన్ని సీజ్ చేసి, పేట్ బషీరాబాద్ పోలీసులకు అప్పగించారు. బ్రింక్స్ క్యాష్ లాజిస్టిక్స్ వాహనంలో రూ.74,07,796 నగదు ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

రూ.19.20 కోట్ల నగదు స్వాధీనం

సిటీబ్యూరో, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ) : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.19.20 కోట్ల నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్ తెలిపారు. రూ.8.22 కోట్ల విలువజేసే ఇతర వస్తువులు, 21,466 లీటర్ల అక్రమ మద్యాన్ని కూడా పట్టుకున్నట్లు చెప్పారు. 248 మందిపై కేసులు నమోదు చేసి, 246 మందిని అరెస్టు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 520 ఫిర్యాదులు రాగా, వాటిని పరిష్కరించారని, 338 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 3,024 లైసెన్స్ ఆయుధాలను కూడా డిపాజిట్ చేసినట్లు రోనాల్డ్‌రాస్ తెలిపారు. తాజాగా, గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.16.913 లక్షల నగదు, రూ.20,652 విలువైన వస్తువులను పట్టుకొని, సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

నేడు దుండిగల్ పరిధిలో.. డ్రోన్‌లపై ఆంక్షలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): ఈ నెల 30న భారత ప్రధాని పర్యటన నేపథ్యంలో దుండిగల్ ఠాణా పరిధిలో రిమోట్ సహాయంతో పనిచేసే డ్రోన్‌లు, పారా గ్లైడర్స్, మైక్రో లైట్స్ ఎయిర్ క్రాఫ్ట్స్ వంటి వాటిని ఎగురవేయడంపై ఆంక్షలు విధిస్తూ సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆంక్షలు అమలులో ఉన్న సమయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై సంబంధిత సెక్షన్ల కింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు.

రంగారెడ్డి జిల్లా కోర్టుల ప్రాంగణంలో.. అమ్మవారి హుండీలో నగదు చోరీ

మన్సూరాబాద్, ఏప్రిల్ 29: రంగారెడ్డి జిల్లా కోర్టుల ఆవరణలో ఉన్న ఆలయంలోని హుండీని పగులగొట్టిన దుండగులు.. అందులోని నగదును ఎత్తుకుపోయారు. ఎల్బీనగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, రంగారెడ్డి జిల్లా కోర్టుల ఆవరణలో అమ్మవారి ఆలయం ఉంది. ఈ ఆలయంలోని హుండీ తాళం పగులగొట్టి ఉండటాన్ని స్వీపర్ గమనించింది. వెంటనే ఈ విషయాన్ని డిస్ట్రిక్ట్ కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ. శోభకు తెలియజేయగా.. ఆమె ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ఆర్థిక ఇబ్బందులతో వృద్ధుడి ఆత్మహత్య

మన్సూరాబాద్, ఏప్రిల్ 29: ఆర్థిక ఇబ్బందులతో ఓ వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎల్బీనగర్ పోలీసుల కథనం ప్రకారం.. మన్సూరాబాద్ నివాసి కరణ్‌కుమార్ (64). అతడి భార్య గీత సోమవారం ఉదయం నల్గొండ జిల్లా చెరువు గట్టులో దైవ దర్శనానికి వెళ్లి, తిరిగి మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇంటికి వచ్చింది. ఇంటిలోకి వెళ్లి చూడగా.. భర్త కరణ్ కుమార్ లుంగీతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని కనిపించాడు. ఆమె వెంటనే అంబులెన్స్‌ను రప్పించి, చికిత్స నిమిత్తం భర్తను కామినేని దవాఖానకు తరలించింది. అతడిని పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే తన భర్త ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు.

గ్రేటర్ @ 41.6 డిగ్రీలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో మహానగరం ఉడికిపోతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా అధిక ఉష్ణోగ్రతలు వరుసగా నమోదవుతుండటంతో ఉష్ణ తాపానికి జనం అల్లాడిపోతున్నారు. దీనికి తోడు గాలిలో తేమ శాతం పడిపోవడంతో వేడిగాలులు వీస్తూ.. ఇళ్లలో ఉన్నవారు కూడా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. కాగా, సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41.6 డిగ్రీల సెల్సియస్, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 29.3 డిగ్రీల సెల్సియస్, గాలిలో తేమ 24 శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న కారణంగా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నదని, ఈ క్రమంలో అధికారులు గ్రేటర్‌కు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేశారు.

అంకితభావంతో పనిచేయాలి

సిటీబ్యూరో, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు 29 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, 25 స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు ఏర్పాటు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో ఆయా విభాగాల సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ.. అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సోమవారం నేరేడ్‌మెట్‌లోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుంచి ఆయా విభాగాలతో సీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ అధికారి పాటిల్ సంగ్రామ్ సింగ్ గణప్రతాప్, ఎలక్షన్ సెల్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

మైనర్‌పై లైంగికదాడి..

20 ఏండ్ల జైలుశిక్ష.. 25వేల జరిమానా

బాధితురాలికి పది లక్షల పరిహారం

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): బంధువుల ఇంటికి వచ్చిన బాలికకు మాయమాటలు చెప్పి తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు బూడిద బాలనర్సయ్య (43)కు 20 ఏండ్ల జైలుశిక్ష, 25వేల జరిమానా విధిస్తూ.. బాధిత బాలికకు పదిలక్షల పరిహారం చెల్లించాలని రంగారెడ్డి జిల్లా 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి హరీఫ తీర్పునిచ్చారు. అదనపు పీపీ కోమలత కథనం ప్రకారం.. మంచాల మండలం లోయపల్లిలోని బంధువుల ఇంటికి బాధిత బాలిక తన తల్లితో కలిసి వచ్చింది. 2016, జూన్ 28న అమాయకురాలైన ఆ బాలికకు మాయమాటలు చెప్పిన నిందితుడు తనతో తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం పెళ్లి చేసుకుంటానని బాలికను నమ్మించి మరో గ్రామంలో కాపురం పెట్టాడు. బాలిక కోసం వెతుకుతున్న తల్లికి గ్రామస్తుల ద్వారా విషయం తెలియడంతో మంచాల పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడు బాలనర్సయ్యను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఆ తర్వాత కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా.. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

మరో కేసులో 2 ఏండ్ల జైలుశిక్ష..

తనను ప్రేమించాలంటూ బాలిక వెంటపడుతూ వేధిస్తున్న హయత్‌నగర్ మండలం బండరావిరాల గ్రామానికి చెందిన నిందితుడు కందికంటి భానుచందర్ (20)కు రెండేళ్ల జైలుశిక్ష, మూడువేల జరిమానా విధిస్తూ.. బాలిక కుటుంబానికి లక్ష రూపాయల పరిహారం అందజేయాలని రంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టు తీర్పునిచ్చింది.

పీఎఫ్ సమస్యల పరిష్కారానికి..

'నిధి ఆప్కే నిఖత్ 2.0' క్యాంప్

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 29: ప్రైవేట్ సెక్టార్‌లలో పనిచేస్తున్న ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) సమస్యలను త్వరితగతిన పరిష్కరించనున్నట్లు జిల్లా నోడల్ అధికారి జి.వరప్రసాద్ తెలిపారు. ప్రావిడెంట్ ఫండ్ సమస్యల పరిష్కారానికి సోమవారం మాదాపూర్ కావూరి హిల్స్‌లోని సన్మేడ్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 'నిధి ఆప్కే నిఖత్ 2.0' పేరిట క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్‌లో పీఎఫ్ సమస్యలు పరిష్కరించేందుకు.. కేవైసీ, పుట్టిన తేదీ.. తదితర సవరణలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్స్ పి.మేఘన, రాహుల్ రావత్, సన్మేడ్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ఉప సంహారణ

సిటీబ్యూరో, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ) : నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే నాటికి హైదరాబాద్‌లో 8 మంది, సికింద్రాబాద్ నుంచి ఒకటి, కంటోన్మెంట్ నుంచి ఐదుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. హైదరాబాద్ పార్లమెంట్ బరిలో 38 మంది అభ్యర్థులు నిలిచారు. ఈ అభ్యర్థులకు సాధారణ పరిశీలకులు, అభ్యర్థుల సమక్షంలో గుర్తులను కేటాయించారు. సికింద్రాబాద్ బరిలో 45 మంది అభ్యర్థులు, కంటోన్మెంట్‌లో 23 నామినేషన్లు వేస్తే ముగ్గురి నామినేషన్లు తిరస్కరణకు గురి కాగా, ఐదుగురు విత్ డ్రా చేసుకోగా బరిలో 15 మంది అభ్యర్థులు నిలిచినట్లు అధికారులు వెల్లడించారు. కాగా, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులతో పాటు జాతీయ, రాష్ట్రీయ గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులతో పాటు పలువురు స్వతంత్రులు బరిలో నిలిచారు.

మల్కాజిగిరి బరిలో 22 మంది..

మేడ్చల్, ఏప్రిల్29 (నమస్తే తెలంగాణ): మల్కాజిగిరి లోక్‌సభ బరిలో 22 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మల్కాజిగిరి లోక్ సభ స్థానానికి 114 మంది అభ్యర్థులు 177 నామినేషన్లు దాఖలు చేయగా... నామినేషన్ల పరిశీలన అనంతరం 77 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించగా 37 నామినేషన్లను ఆమోదించారు. నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా సోమవారం 15 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 22 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ వెల్లడించారు. బరిలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో గుర్తులను కేటాయించామని తెలిపారు.

చేవెళ్ల బరిలో 43 మంది..

రంగారెడ్డి, ఏప్రిల్ 29(నమస్తే తెలంగాణ): చేవెళ్ల లోక్‌సభ నుంచి 43 మంది బరిలో నిలిచారు. మొత్తం 64 మంది అభ్యర్థులు 88 నామినేషన్లను దాఖలు చేశారు. ఈనెల 26న స్క్రూటినీ ప్రక్రియ పూర్తయ్యాక 18 మంది నామినేషన్లను తిరస్కరించడంతో బరిలో 46 మంది అభ్యర్థులు నిలిచారు. వీరిలో 23 మంది వివిధ జాతీయ, రాష్ట్రీయ గుర్తింపు పొందిన పార్టీల నుంచి నామినేషన్లను దాఖలు చేయగా..మరో 23 మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. నామినేషన్ల ఉప సంహరణ సందర్భంగా ముగ్గురు అభ్యర్థులు మాత్రమే ఉప సంహరించుకున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక రాజేంద్రనగర్‌లోని ఆర్వో కార్యాలయంలో అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు అభ్యర్థుల సమక్షంలో గుర్తులను కేటాయించారు.

విస్తృతంగా ఓటరు అవగాహన

సిటీబ్యూరో, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): నగరంలోని పలు కాలనీల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్‌రాస్ ఆదేశాల మేరకు ఓటరు అవగాహనకు క్షేత్రస్థాయిలో స్వీప్ కార్యక్రమాలను చేపడుతున్నారు. బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, డీపీఓలు, సీఓలు ఇంటింటికీ వెళ్లి పోలింగ్ తేదీ స్టిక్కర్ వేస్తూ..ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడంతో పాటు ఓటు వేయాలని చెబుతున్నారు. కూరగాయల మార్కెట్లు, బ్యాంకులు, ప్రధాన కూడళ్లు, అన్ని బస్తీల్లో స్వీప్ కార్యక్రమాలు ముమ్మరంగా చేపడుతున్నారు. పీడబ్ల్యూడీ, సీనియర్ సిటిజన్స్‌కు సాక్ష్యం యాప్‌పై అవగాహన కల్పిస్తున్నారు. నగర వ్యాప్తంగా స్వయం సహాయక సంఘా ల మహిళలతో సమావేశాలు నిర్వహించి ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కు వినియోగం, ఓటరు జాబితాలో తమ ఓటు ఉన్నది లేనిది ఎలా చెక్ చేసుకోవాలి, పోలింగ్ బూత్ తెలుసుకోవడం, తదితర అంశాలపై అవగాహన కల్పించి.. ప్రతిజ్ఞ చేయించారు. జియాగూడ బస్తీలో, కుమ్మరివాడి, జూబ్లీహిల్స్ సర్కిల్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి మే13న ఓటు వేయాలని స్టిక్కర్ వేస్తూ, ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-328121

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-328125

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-327882

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083.
NT-311886

TOURS & TRAVELS

★29/4, 5/5 రామేశ్వరం, అరుణాచలం 22యా॥ *18/5. 8 జ్యోతి॥, 4 ద్వారకలు, సముద్రంలో శివ లింగాలు. *26/6 కాశి, అయోధ్య 12 రో॥ *7/9 కాశి, నేపాల్, ముక్తినాథ్ *25/1/2025 గిరిజాదేవి, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. భాస్కరరావు 9848486847.
NT-327893

★మహదేవ టూర్స్: 26/5 చార్‌ధాం, 11/6 నేపాల్ ముక్తినాథ్, 7/7 నవాదేవి అమరనాథ్, 10/7 వైష్ణవి అమరనాథ్ @ 9908844377
NT-311998

PLOT FOR SALE



★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716.
NT-328320

★HMDA /RERA Approved plots, Bangalore HW, Near Kothur, Gated Comn Devp, Spot Reg. Bank Loans Available, 167 Sq.yrd onwards, Rs. 17,999/- Sq.yrd. contact : 9347534046
NT-339494

HOUSE FOR SALE

★G+1 Independent House 110 Sq.Yds, G+2 BHK, 1st Floor 3 Rental Portion @ Subash Nagar, Jeedmetla, Suchitra. Cont: 6300279640.
NT-311894

HOUSE FOR SALE

★New Constructed House 3 Floors Pent House for Sale at Road No: 9, 10 Gayatrinagar Colony with Four Double Bed Room Hall & Two Bed Room Hall and Car Parking Contact: 9966260321 & 8919635680, 7013728566
NT-311996

TO-LET

★For Rent Next to Chikkadpally Metro available 2000 ft i spread on G+2 floors with Terrace access. deal for any. Investor/ enreprenuer 2start backpack hostel for girls 48 capacity in bunk beds. charging between 3 to 4k per month. 9948350002
NT-328339

COMMERCIAL FOR SALE

★Commercial 1st Floor Abids 3528 Sft. Attached Men/Women Rest rooms. Most Suitable for BPO. Chance Deal. Rs.5,299/ Sft. clr Title. no dedicated parking. 9948350002
NT-328338

WANTED

jobs Apply Now!

★Drivers, Ayahs, Sisters, DMOs, Gynec, Specialists Sreedhar Kidney ivf Polyclinics, Mehidipatnam Gachibowli. Ph: 9000031893, 9059343005, 9848030473
NT-311893

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్స్ ASO, Qly: 10th- డిగ్రీ 8 గం॥లు జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గం॥లు జీతం: 30 వేలు, హౌస్ కీపింగ్ 12 వేలు -15వేలు All ఏరియాస్. ఫోన్: 9010121804.
NT-311995

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్ /ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155.
NT-1215

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

★CIVIL Site Engineer with Experience 5 Years Job Location: Chandanagar, Contact: +91 9912990546
NT-328215

★ACCOUNTANTS/ Assistants, Graduates/ CA Articles with Exp in Tally, GST, Income Tax. M/F Salary 10-25k. Murthy & Sastry Narayanaguda Metro Pillar B-1176, Hyd. telikepalli2001@rediffmail.com. Ph: 9396549089
NT-327805

WANTED

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి !! +91 9324912075 కి కాల్ చేయండి
NT-016

★Hyderabad Based NGO requires Accounts Officer, NGO Accounting Exp only can apply, Salary: 30k Mail: hr@bhavishyabharat.in.
NT-00722

అర్జెంటుగా కావలెను

★RTC లో పనిచేయుటకు ITI Motor, Diesel Machanics, Electricians and సెక్యూరిటీ గార్డ్స్ కావలెను (వసతి సౌకర్యం కలదు) Ph: 040-66366664, 9246663777, 9392663777.
NT-311994

CHANGE OF NAME

★I, Tulsi Devi Spouse of Abhay Kumar Singh, R/o Dighwara, Barberna, Saran, Bihar - 841207, have changed my name from Tulsi Devi to Tulasi Kumari vide affidavit dt.29-4-2024 Sec-Bad Court.
NT-328132

LOST

★I, Manchikanti Suresh S/o. Manchikanti Narasaiah, permanent R/o H.No. 3-70, Pembi, Nirmal, T.S-504203, Presently R/o. H.No: 10-57, Shamshabad Muncipal & (M), R.R.Dist, T.S-501218. I Lost my Original Indian Passport No. R5268824. on Dated: 26-04-2024, at Shamshabad Area, If any found please call: 7093177730.
NT-327808

★I, RAKESH CHOWDARY VANKA, S/o. RAMA KRISHNA VANKA, R/o. Flat No-A001, Movie Towers, Kokapet, Gandipet Mandal, R-R-Dist, Hyderabad, Telangana-500075, I have Lost my Passport. No. L5570330, While shifting of my house from Alakapoor Township to Kokapet. If anyone found please contact: 8497972222
NT-311843

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205